జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శుక్రవారం 17-10-2025




## రాజన్న మూసివేతపై భక్తుల గందరగోళం

సమ్మక్క, శివరాత్రి వరకు దర్శనాలు కొనసాగించాలి

బీఆర్ఎస్ నేతలు చెల్మెడ, వినోద్ కుమార్

వేములవాడ, అక్టోబర్ 16, (ప్రజాజ్యోతి):
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనం సమ్మక్క సారలమ్మ, మహా శివరాత్రి వరకు నిరంతరంగా కొనసాగాలని బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, మాజీ పార్లమెంట్ సభ్యుడు బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.

ఈ సందర్భంగా చల్మెడ లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ రాజన్న ఆలయాన్ని మూసివేస్తున్నారని వస్తున్న ప్రకటనలు భక్తుల్లో గందరగోళం సృష్టిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజన్న దర్శనం ఎల్ఈడీ స్క్రీన్‌పై చూపిస్తామని, ప్రచార రథంపై దేవుడిని ఎలా చూపిస్తారని, ప్రచార రథం చుట్టూ భక్తులు తిరగాలా అని ప్రశ్నించారు.భక్తుల మనోభావాలను గౌరవిస్తూ, జాతరలు ముఖ్యంగా సమ్మక్క - సారక్క, మహాశివరాత్రి వరకు ఆలయాన్ని మూసివేయకుండా దర్శనం నిరంతరంగా కొనసాగించాలన్నారు.రాజన్న ఆలయం చుట్టుపక్కల 5 వేలకుపైగా చిరు వ్యాపారులు తమ జీవనోపాధి సాగిస్తున్నారనీ, ఆలయం మూసివేతతో వారి జీవితాలు దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు.



# మక్క రైతులకు లభించని 'మద్దతు'

- ప్రారంభం కాని కొనుగోలు కేంద్రాలు - దళారులకు తక్కువ ధరకు విక్రయం

కరీంనగర్, అక్టోబరు 16:
ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు మద్దతు ధర లభించక మొక్కజొన్న సాగు చేసిన రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మొక్కజొన్న పంట కోతలు ప్రారంభమై 20 రోజులు కావస్తున్నా ఇప్పటి వరకు మార్క్‌ఫెడ్‌లో మక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు. దళారులకు తక్కువ ధరకే మక్కలను అమ్ముకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గత ఏడాది మక్కల మద్దతు ధర క్వింటాలుకు 2,225 రూపాయలు ఉండగా ఈసారి మరో 175 రూపాయలు పెంచి 2,400 రూపాయలుగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. బహిరంగ మార్కెట్‌లో మద్దతు ధరకన్నా తక్కువ ధరకే వ్యాపారులు మక్కలను కొనుగోలు చేస్తున్నారు. 1,800 నుంచి 2,100 రూపాయలు క్వింటాలుకు చెల్లిస్తున్నారు. చొప్పదండి మార్కెట్‌లో ప్రతి ఏటా 50 వేల క్వింటాళ్ల వరకు మక్కల విక్రయాలు జరుగుతుంటాయి. చొప్పదండితోపాటు రుగున్న ఉన్న రామడుగు, గంగాధర, జూలపల్లి, ధర్మారం, ఎలిగేడు మండలాల నుంచి రైతుల మక్కలను మార్కెట్‌కు తీసుకువస్తుంటారు. ఆశించిన మేరకు పంట దిగుబడి రాలేదని, మక్కల్లో తేమ అధికంగా ఉందని వ్యాపారులు ధరను తగ్గిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఆరుతడి పంటలైన మొక్కజొన్న పంటను పండించిన రైతులు కొనుగోలు కేంద్రం లేక ఇబ్బంది పడుతున్నారు. రైతులు చెల్లలోనే మక్కలను ఆరబెడుతున్నారు. వర్షాలు పడితే నష్టపోతామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఇసుక ట్రాక్టర్ బోల్తా డ్రైవర్ మృతి

యువకుని మృతితో గ్రామంలో విషాదఛాయలు

జమ్మికుంట, అక్టోబర్16 ( ప్రజాజ్యోతి):
హుజురాబాద్ మండలంలోని రాంపూర్ శివారులో నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇసుక ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషాదకర సంఘటన గురువారం తెల్లవారుజామున చోటుచేసుకుంది.



# ఐకెపి సెంటర్లలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**గంభీరావుపేట అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి):** గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు సముద్రాలింగాపూర్. గజసింగవరం దమ్మన్నపేట. గంభీరావుపేట నర్మాల గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ కోమిరిశెట్టి విజయ.తాసిల్దార్ మారుతి రెడ్డి కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ముందుగానే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిందని రైతులందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని అమ్ముకొని మద్దతు ధర పొందాలని రైతులు మ్యాచర్ వచ్చేటట్లు చూసుకొని తాలు పొల్లు లేకుండా చూసుకోవాలని కటింగ్ లేకుండా మద్దతు ధర పొందాలని అన్నారు, ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొమ్మిశెట్టి విజయ తిరుపతి. తాసిల్దార్ సురేష్. ఏపిఎం దేవరాజ్. మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ప్రభాకర్ కోటలింగం. కాంగ్రెస్ నాయకులు రైతులు హామాలీలు మహిళా సంఘ సభ్యురాలు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ఓటర్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి - బీ ఎల్ ఓ గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలి**

**- ఓటరు జాబితా సంబంధించి పలు అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ**

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్-16: (ప్రజా జ్యోతి )**

పెండింగ్ ఓటర్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఆదేశించారు.ఓటర్ జాబితా, తదితర అంశాలకు సంబంధించి అన్ని జిల్లాల కలెక్టర్లతో గురువారం రాష్ట్ర సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఎం హరిత హాజరయ్యారు.సీఈఓ మాట్లాడారు. బూత్ స్థాయి అధికారుల నియామకం, నూతన ఓటర్లకు ఓటర్ కార్డుల పంపిణీ వంటి పలు అంశాలపై సూచనలు చేశారు. ఓటర్ జాబితా సంబంధించి పెండింగ్ దరఖాస్తులు ఎక్కడైనా ఉంటే కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఫారం 6, 7, 8 దరఖాస్తులకు సంబంధించి, నోటీస్ పీరియడ్ జారీ చేసిన 7 రోజుల లోగా పరిష్కరించాలన్నారు. జిల్లాలో ప్రతి పోలింగ్ బూత్ కు బూత్ స్థాయి అధికారి (బీఎల్ఓ) ల నియామకం పూర్తి కావాలని, వారికి ఐడీ కార్డులు జారీ




చేయాలని సూచించారు. నూతన ఓటర్లకు ఓటర్ ఐడీ కార్డుల పంపిణీ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, వేములవాడ తహసీల్దార్ విజయ ప్రకాష్ రావు, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, ఎలక్షన్ సెక్షన్ అధికారి రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలి

**ధాన్యాన్ని దళారులకు అమ్మ వద్దు - బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నరసయ**



**ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డిపేట మండలంలో రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్ముకోవద్దని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొని గిట్టుబాటు ధరను పొందాలన్నారు. తొందరపడి దళారులకు తమ పంటను అమ్మి నష్టపోవద్దని కోరారు ఎల్లారెడ్డిపేట మండలంలో 17 ఐ కే పి సెంటర్లు 10 ఫ్యాక్స్ సెంటర్లు ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని అన్నారు రైతులకు తూకంలో ఎలాంటి మోసం లేకుండా వడ్లను కొనుగోలు కేంద్రాలకు తరలించే బాధ్యతను ఐకెపి. ఫ్యాక్స్ సెంటర్ల నిర్వాహకులు బాధ్యత తీసుకోవా లన్నారు గతంలో మాదిరి కాకుండా రైతులకు ఎట్టి పరిస్థితులలో నష్టం రానివ్వ వద్దని మహిళా సంఘాలకు విజ్ఞప్తి చేశారు రైస్ మిల్లులను జిల్లా పౌరసరఫరాధికారులు ఆయా సెంటర్లకు కేటాయిస్తారని తెలిపారు దానికి అనుగుణంగానే వడ్లను తరలించి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు మహిళా సంఘాలను బలోపేతం చేయాలని ఉద్దేశంతో మహిళా సంఘాలకు ఐకెపి కొనుగోలు సెంటర్లను అప్పగించడం జరిగిందన్నారు మండలంలోని బుగ్గ రాజేశ్వర తండా అల్మాస్పూర్ కిష్ట నాయక్ తండా. రాజన్నపేట. రాచర్ల బొప్పాపూర్ బాకురుపల్లి తండా. గ్రామాలలో గురువారం ఐకెపి కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ఎస్కే సాబేరా బేగం ప్రారంభించడం జరిగిందన్నారు ఐకెపి ఇన్చార్జ్ ఏపిఎం లక్ష్మణ్ తో పాటు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ డైరెక్టర్లు గణపతి చెట్టుపల్లి బాలయ్య గుల్లపల్లి లక్ష్మారెడ్డి కిష్టారెడ్డి నాయకులు ఎస్ కే సాహెబ్ కొండాపురం శ్రీనివాసరెడ్డి చేపూరి రాజేశం కల్లూరు బాపురెడ్డి ముక్క శంకర్ సిరిసిల్ల సురేష్ సోనవేన్ రాజయ్య మందాటి దేవేందర్ భూమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దయ్య దేవునికి మొక్కులు చెల్లింపులు

**మాజీ సర్పంచ్ రెడపాక ప్రమీల - శ్రీనివాస్**

**ధర్మారం,అక్టోబర్16(ప్రజా జ్యోతి)**



దండేపల్లి మండలంలోని పెద్దయ్య దేవునికి బొట్లవనపర్తి గ్రామ మాజీ సర్పంచ్ తోపాటు నాయకులు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొట్లవనపర్తి గ్రామం నుండి ప్రతి సంవత్సరం పెద్దయ్య దేవుని దగ్గరికి వచ్చి మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు.పెద్దయ్య దేవునికి కొబ్బరికాయలు కొట్టి, తీర్థ ప్రసాదాలు ఆరగించి మొక్కులు చెల్లించుకున్నామన్నారు.మా గ్రామ ప్రజలందరికీ దేవుని యొక్క ఆశీస్సులు ఉండాలని, రైతులకు పాడిపంటలు బాగా పండాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆ దేవుని కోరుకున్నట్లు తెలిపారు. గ్రామ సర్పంచ్ రెడపాక ప్రమీల శ్రీనివాస్,కో ఆప్షన్ సభ్యులు బోట్ల శేఖర్,నీటి సంఘం మాజీ చైర్మన్ నేరెళ్ళ అంజయ్య గౌడ్, మాజీ వార్డు సభ్యుడు రెడపాక పోచయ్య, కొంద్ర బాబు, బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కొంద్ర రాజేందర్, నాయకులు రెడపాక నర్సయ్య, కొమ్ము మల్లేశం,ఆవుల రాజయ్య,బిరుదుల మల్లేశం పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ లో ముందస్తు దీపావళి సంబరాలు



**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 16( ప్రజాజ్యోతి)**

స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ముందస్తు దీపావళి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూదీపావళి పండుగ వెలుగులు నింపే పండుగ అని చెడుపై మంచి సాధించిన విజయం ఈ పండుగను సూచిస్తుందని తెలిపారు. ప్రజలందరూ బాణాసంచా కాల్చి వేడుకలు జరుపుకోవడం ఒక ఆనమయితిగా వస్తుందని పేర్కొన్నారు. చూడ చక్కటి దీపావళి వచ్చింది - ఆనందాన్ని తెచ్చింది దీపావళి, దీపావళి - శుభ దీపావళి నృత్యాలు ప్రధానంగా విద్యార్థులు ప్రదర్శించిన నరకాసుని వద నాటిక అద్యంతం ఆకట్టుకున్నది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి

**ముస్తాబాద్: అక్టోబర్ 16 ( ప్రజా జ్యోతి )**



ముస్తాబాద్ మండలం తుర్కపల్లి గ్రామానికి చెందిన.కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఉపాధ్యక్షుడు కర్రోల్ల నరసయ్య, తండ్రి కర్రోల మైసయ,అనారోగ్యం తో మృతి చెందారు విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్రెడ్డి,వారి కుటుంబాన్ని గురువారం రోజున పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు, పార్టీ కాంగ్రెస్ తరపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కొండం రాజిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జల రాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెలుముల రామ్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెలుముల రామచంద్ర రెడ్డి, గ్రామ నాయకులు టోనీ, ఏల్లంలు తదితరులు పాల్గొన్నారు

## ఎల్ఎల్ఎంలో సీటు పొందిన బీమా మహేష్‌కు సన్మానం



**వేములవాడ, అక్టోబర్ 16, (ప్రజాజ్యోతి):**
ఉస్మానియా యూనివర్సిటీలో సీటు సాధించిన న్యాయవాది బీమా మహేష్ ని గురువారం సీనియర్ సివిల్ కోర్ట్ ఏజిపి బొడ్డు ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ కోర్ట్ ఏజిపి పుప్పాల భానుకృష్ణ, న్యాయవాది హరికృష్ణ పాల్గొన్నారు.

## మోతే బ్రిడ్జి పై మరమ్మత్తులు చేయించిన హరీష్



**రామడుగు,అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి)**
ఇటీవల కురిసిన వర్షాలతో రామడుగు మండలం మోతే వంతెనపై పెద్ద గుంతలు ఏర్పడి వాహనదారులకు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన హరీష్ గురువారం మరమ్మత్తులు చేయించారు. ఈ సందర్భంగా వాహనదారులు హరీష్ కు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఇన్ కేబుల్ కార్యాలయంలో షార్ట్ సర్క్యూట్ బాధాకరం

### బీజేపీ నేత ప్రతాప రామకృష్ణ



**వేములవాడ, అక్టోబర్ 16, (ప్రజాజ్యోతి):**
వేములవాడ పట్టణంలోని ఇన్ కేబుల్, ఎస్ఆర్ఆర్ కార్యాలయంలో గురువారంషార్ట్ సర్క్యూట్ ద్వారా పరికరాలు దగ్ధం కాగా, బీజేపీ సీనియర్ నాయకులు ప్రతాప రామకృష్ణ, పట్టణ బిజెపి అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ లు పరిశీలించారు. వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ అన్ని రకాల వార్తలను ప్రజల వద్దకు చేరవేసే గొప్ప పాత్ర మీడియా ప్రతినిధులది అన్నారు. షార్ట్ సర్క్యూట్ దాదాపు రెండు నుండి మూడు లక్షల వరకు నష్టం ఉండవచ్చని అంచనా వేశారు. ఈ ఘటనపై సెస్ వారు నివేదిక తీసుకొని ప్రభుత్వం తరఫున నష్ట పరిహారం అందించాలని సూచించారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థలు

# చేయూత నందించడం అభినందనీయం

### మంథని మండల విద్యాధికారి దాసరి లక్ష్మి



**మంథని, అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి):**
ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థుల కోసం స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి చేయూత అందించడం అభినందనీయమని మండల విద్యాధికారి దాసరి లక్ష్మి అన్నారు. మంథని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మహిలాన్ ఫార్మసీ ల్యాబ్ హైద్రాబాద్ స్వచ్ఛంద సంస్థలు అందించిన డ్యూయల్ డెస్క్ బెంచీలను గురువారం మంథని మండల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఎంఈఓ లక్ష్మి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు చొరవతో విద్యార్థుల అభివృద్ధిని కాంక్షిస్తూ రాష్ట్రంలో విద్యాభివృద్ధిని పెంచే కార్యక్రమంలో మహిలాన్ ఫార్మసీ ల్యాబ్ హైద్రాబాద్ స్వచ్ఛంద సంస్థలు కూడా పాలు పంచుకోవడం సంతోషించదగ్గ పరిణామమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద విద్యార్థులకు చేయూతను అందించే విధంగా స్వచ్ఛంద సంస్థలు కృషి చేస్తున్నాయని, అలాంటి ప్రయత్నంలో భాగంగా వివిధ ప్రభుత్వ పాఠశాలకు డ్యూయల్ డెస్క్ బెంచీలను పంపిణీ చేయడం శుభ పరిణామం అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు చొరవతో ఇట్టి బెంచ్ లను మంథని మండల ప్రభుత్వ పాఠశాలలకు అందజేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ లు మోసం శ్రీనివాస్, జె సురేష్ కుమార్, ఈదులపల్లి నరసింహారావు, జెడ్పి బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలత, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ మల్లయ్య, ఉపాధ్యాయులు భరత్ రెడ్డి, ఎర్రం రమేష్, వకులాభరణం నరేష్, రాజ్ పవన్, మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప తిరుపతి రెడ్డి

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ - 16 (ప్రజా జ్యోతి)**
రైతులు తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సూచించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూర్, పెద్దబోనాల, సర్దాపూర్ లోని ఏఎంసీలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప తిరుపతి రెడ్డితో కలిసి గురువారం ప్రారంభించారు. అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దళారులకు అడ్డుకట్ట వేసేందుకు, రైతులకు మద్దతు ధర అందించేందుకు ఈసారి ముందుగానే పీఏసీఎస్, ఐకేపీ, డీసీఎంఎస్, మెప్మా ఆధ్వర్యంలో మొత్తం 231 కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామని వెల్లడించారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా, తేమ శాతం 17 ఉండేలా చూసుకుని కేంద్రాలకు తరలించాలని సూచించారు. ప్రభుత్వం గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.2389, కామన్ రకానికి రూ.2369 నిర్ణయించిదని వెల్లడించారు. రైతులు తమ ధాన్యాన్ని శుభ్రంగా తీసుకువచ్చి, మద్దతు ధర పొందాలని తెలిపారు. జిల్లాలోని రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, దళారులకు ధాన్యం విక్రయించవద్దని కోరారు. ఇక్కడ జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్ర ప్రకాశ్, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.



# శృంగేరి పీఠాధిపతికి ఘన స్వాగతం పలకాలి

### బీజేపీ నేత ప్రతాప రామకృష్ణ



**వేములవాడ, అక్టోబర్ 17, (ప్రజాజ్యోతి):**
ధర్మ విజయయాత్రలో భాగంగాఈ నెల 19న వేములవాడకు విచ్చేస్తున్న శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి స్వామికి హిందూ బంధువులందరూ ఘనస్వాగతం పలకాలని బీజేపీ సీనియర్ నాయకులు ప్రతాప రామకృష్ణ, రాపెల్లి శ్రీధర్ లు పిలుపునిచ్చారు.వారు మాట్లాడుతూసనాతన ధర్మ పరిరక్షకులు, భారత దేశంలో నాలుగు పీఠాలను స్థాపించి వాటిని సంరక్షిస్తున్న దైవ సమానులు విధుశేఖర భారతి స్వామి శంకరామఠం, అభినవ విద్యా తీర్థ సదనం, బ్రాహ్మణ నిత్యాన్న సత్రం కుంభాభిషేకానికి విచ్చేస్తున్న సందర్భంగా పెద్ద ఎత్తున పాల్గొని వారి అనుగ్రహ భాషణం పొందాలని సూచించారు. స్వామివారి దర్శనం జన్మజన్మల పుణ్యంగా భావించి అందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రేగుల మల్లికార్జున్, కోలా కృష్ణస్వామి, బండ మల్లేశం, రుద్రంగి వెంకటేశం, సంటి మహేష్, బిల్లా కృష్ణ, గుడిసె మనోజ్, వివేక్ రెడ్డి, సాయి, కటకం శ్రీనివాస్, అన్నం నరసయ్య, నామాల శేఖర్, చిక్కుడు మల్లేశం, పిన్నింటి హనుమాన్లు, జవ్వాజి శేఖర్, గుంటి కనకయ్య, మైలారం శ్రీనివాస్, రాజు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# కలెక్టర్ సారు మా స్కూలుకు బస్సులు నడిపించండి మోడల్ స్కూల్ విద్యార్థులు



**గంభీరావుపేట అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి)**

గంభీరావుపేట మండల కేంద్రంలోని దమ్మన్నపేట గ్రామంలో గల మోడల్ స్కూల్ వెళ్లాలంటే విద్యార్థులకు బస్సులు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు దమ్మన్నపేటకు బస్సు మార్గాలు సరిగా లేవని,ఉన్న బస్సులు కూడా టైంకు రావట్లేదని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు ఉన్న రూట్లలో సమయానికి రాక ఆటోలను ఆశ్రయించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.సమయానికి బస్సులు రాకపోవడంతో పాఠశాలలకు వెళ్లలేక పోతున్నామని విద్యార్థులు వాపోతున్నారు. కలెక్టర్ సార్ మా పాఠశాల సమయంలో బస్సులు నడిపించాలని సమయానికి బస్సులు రాక మోడల్ స్కూల్లో చదివే వివిధ గ్రామాల నుండి వచ్చే విద్యార్థులకు సమయానికి బస్సు లేక, సమయానికి చేరుకోలేక, ఇబ్బంది పడుతున్నామని తెలియజేశారు బస్సులు లేక నడుచుకుంటూ విద్యార్థులు .దమ్మనంపేట గోరంటాల సముద్రా లింగాపూర్, నాగంపేట, విద్యార్థులు విద్యార్థినీలు, కామారెడ్డి కరీంనగర్ డిపోల నుండి పెద్దమ్మ స్టేజి వద్ద దిగి నడుచుకుంటూ వస్తున్నారని మార్గమధ్యంలో కోతుల బెడద తో భయం భయంగా వెళ్తున్నారు కలెక్టర్ సారు మా పాఠశాలకు సమయానికి బస్సు వచ్చే విధంగా చూడాలని విద్యార్థులు వేడుకొన్నారు దూర ప్రాంతాల నుంచి వచ్చేవారు లింగన్నపేట కొత్తపల్లి గంభీరావుపేట ముస్తాబాద్ మండలాల నుండి వచ్చేవారికి గంభీరావుపేట లింగన్నపేట మధ్య రోడ్డు మొన్నటి వర్షాలకు కొట్టుకపోవడంతో, బ్రిడ్జి పనులు నత్త నడక సాగడంతో, బస్సులు రావట్లేదని వచ్చే బస్సులు సిద్దిపేట బస్సులు నర్మల మీదుగా కామారెడ్డికి వెళ్తున్నాయి, దీనివల్ల గంభీరావుపేట ప్రజలు మోడల్ స్కూల్లో చదివే విద్యార్థులకు బస్సు సౌకర్యం లేకుండా పోయిందని ఇప్పటికైనా రాజకీయ నాయకులు ప్రభుత్వ అధికారులు, డిపో మేనేజర్లు ఆలోచన చేసి గంభీరావుపేట మీదగా బస్సులు నడపాలని విద్యార్థి విద్యార్థినీలు ప్రజలు కోరుకుంటున్నారు

# సింగరేణి అధికారికి ఘనంగా పదవీ విరమణ వీడ్కోలు

**గోదావరిఖని , అక్టోబర్ 16(ప్రజా జ్యోతి)**

సింగరేణిలో జీఎం గా పని చేస్తూ పదవీ విరమణ పొందిన అధికారికి తోటి అధికారులు ఘనంగా సత్కరించారు.గురువారం ఆర్ జీవన్ జిఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి ఆర్జీవన్ జీఎం లలిత్ కుమార్ హాజరై ఈ నెలలో పదవి విరమణ పొందనున్న కార్పోరేట్ హెచ్ ఆర్ జిఎం డి.వెంకటరమ రెడ్డికి శాలువా కప్పి సత్కరించారు.జ్ఞాపిక బహూకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటరమ రెడ్డి సింగరేణి లోనే కీలకమైన (హెచ్ ఆర్.డి)లో కార్పోరేట్ లో ఎన్నో కీలకమైన నిర్ణయాలు తీసుకున్నారని,విధులలో ప్రత్యేక శ్రద్ధ వహించి కంపెనీకి ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో యస్ ఓ టు జియం చంద్రశేఖర్,ఏరియా ఇంజినీర్ రామ్మోహన్,ఏజంట్ యల్.రమేష్,ఏరియ రక్షణ



అధికారి సాయి ప్రసాద్,పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,ఇతర అధికారులు శివ నారాయణ,లక్ష్మీరాజు,దినిల్ కుమార్, హనుమంతరావు, వీరారెడ్డి,వేణు పాల్గొన్నారు.

# చిగురుమామిడి ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన విజయ్ కుమార్

### ఘన స్వాగతం పలికిన మండల పరిషత్ ఉద్యోగులు - శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**చిగురుమామిడి అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి)**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి ఎంపీడీవో గా తూపట్ల విజయ్ కుమార్ గురువారం బాధ్యతలు చేపట్టారు.ఇక్కడ పనిచేసిన ఎంపీడీవో మధుసూదన్ ను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేయగా ఆ స్థానంలో విజయ్ కుమార్ బాధ్యతలు తీసుకున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిమ్మాపూర్ నుండి డిప్యూటేషన్ పై జమ్మికుంటలో విధులు నిర్వహిస్తూ చిగురుమామిడికి అధికారులు ఆదేశాల మేరకు వచ్చినట్టు చెప్పారు.మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని మండల ప్రజలు సహకరించాలని ఎంపీడీఓ కోరారు. గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురా వాలని వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. చిగురుమామిడి ఎంపీఓగా కిరణ్ కుమార్ బాధ్యతలు తీసుకున్నారు.కిరణ్ కుమార్ గతంలో చిగురుమామిడి మండలంలోని పలు గ్రామాల్లో కార్యదర్శిగా పనిచేసే పలు గ్రామాలు అభివృద్ధికి కృషి చేశారు.బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవోను మండల పరిషత్ ఉద్యోగులు,కారోబార్ లు కలసి శుభాకాంక్షలు తెలిపారు.చిగురుమామిడి ఎంపీడీవో గా విజయ్ కుమార్,ఎంపిఓగా కిరణ్ బాధ్యతలు తీసుకున్న సందర్భంగా ఇందుర్తి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చింతపూల నరేందర్ పటేల్,మాజీసర్పంచ్ పుల్లూరి రాజు,హుస్నాబాద్ ఏఎంసి డైరెక్టర్ బొడిగె పరశురాములు గౌడ్,చిగురుమామిడి కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు అందే సురేష్ లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఫారెస్ట్ అధికారులపై దాడి చేసిన

# కేసులో నిందితుల రిమాండ్

### కోనరావుపేట ఎస్ ఐ కే ప్రశాంత్ రెడ్డి

**కోనరావుపేట: అక్టోబర్.16(ప్రజా జ్యోతి)**




ఈనెల 11న మండల ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న కొంగర సుదర్శన్ మరియు సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాస్ , బీట్ స్టాఫ్ దప్పుల బలరాం కలిసి రాత్రి పూట గస్తీ తిరుగుతున్న సమయంలో మర్రిమడ్ల గ్రామానికి చెందిన కడకుంట్ల విజయ్ చెలిమెల ప్రవీణ్ ఇద్దరు వ్యక్తులు మర్రిమడ్ల ఏకలవ్య స్కూల్ వద్ద రాత్రి సమయంలో రోడ్డుపై మద్యం సేవిస్తూ విధి నిర్వహణలో ఉన్న ఫారెస్ట్ అధికారులను అడ్డుకొని, వారితో గొడవపడి వారి గల్లా పట్టుకొని దాడి చేశారని, ఎఫ్ బి ఓ సుదర్శన్ కోనరావుపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్సై కే ప్రశాంత్ రెడ్డి కేసు నమోదు చేసి, కేసు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. దర్యాప్తులో భాగంగా ఈ రోజున ఇద్దరు నిందితులను పట్టుకొని జ్యూడిషల్ రిమాండ్ కోసం కోర్టుకి తరలించరూ విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపైన దాడి చేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయనీ తెలిపారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్



తంగళ్ళపల్లి అక్టోబర్ 16:(ప్రజా జ్యోతి)

తంగళ్ళపల్లి మండలం సారంపెల్లి గ్రామంలో ఇందిరా క్రాంతి పథకం ఆధ్వర్యంలో మహిళా సంఘాల సమన్వయంతో వడ్ల కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుపుల స్వరూప తిరుపతిరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని, ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, ఏపీఎం రజిత, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తిరుపతి రెడ్డి, రాములు, కాంగ్రెస్ నాయకులు సత్తు శ్రీనివాస్ రెడ్డి, మునిగేల రాజు, శ్రీనివాస్, రైతులు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# గౌడ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**కొనరావుపేట: అక్టోబర్.16) ప్రజా జ్యోతి)**

కొనరావుపేట.మండలం నిజామాబాద్ గ్రామంలో గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులుగా ముష్టం రాజయ్యా గౌడ్ ఉపాధ్యక్షులుగా జవ్వాజి శ్రీకాంత్ గౌడ్ ప్రధాన కార్యదర్శిగా పాలకుర్తి శ్రీనివాస్ గౌడ్ కోశాధికారిగా గుండా మహేష్ గౌడ్ కార్యదర్శిగా గుండా తిరుపతి గౌడ్ కార్యవర్గ సభ్యులు శ్రీకాంత్ గౌడ్ రాజు గౌడ్ శ్రీనివాస్ గౌడ్ మధు గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

## బాధిత కుటుంబాలకి చెల్మెడ పరామర్శ



**వేములవాడ, అక్టోబర్ 16, (ప్రజాజ్యోతి):** రుద్రంగి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త మీసాల అజయ్ తండ్రి మీసాల రాజలింగం ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, వారి కుటుంబ సభ్యులను, మాజీ వార్డు మెంబర్ గసిగంటి కొండయ్య సోదరుడు లక్ష్మీ నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు గురువారం పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి వెంట సీనియర్ నాయకులు ఆకుల గంగారాం, దేగావత్ తిరుపతి, దయ్యాల కమలాకర్, గంగం మహేష్, మాడిశెట్టి ఆనందం, మంచే రాజేశం, చెప్యాల గణేష్, ఉప్పులూటి గణేష్, తలారి నర్సయ్య, దయ్యాల పెద్దులు, చిట్టాపురం నరసయ్య, నారాయణ, సింగారపు గంగాధర్, కోడిగంటి శ్యామ్, కదాసు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద మృతి కాదు..హత్యే

- కరీంనగర్ లో భర్తను చంపిన భార్య
- భర్తకు మద్యంలో నిద్ర మాత్రలు కలిపి త్రాగించిన భార్య
- అపస్మారక స్థితిలోకి వెళ్ళిన భర్తను చీరతో ఉరేసి హత్య
- భార్యతో సహా సహకరించిన మరో ఐదుగురు అరెస్ట్




**కరీంనగర్ క్రైం,అక్టోబర్ 16,(ప్రజాజ్యోతి** గత నెల 17న కరీంనగర్ టూ టౌన్ పరిధిలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన వ్యక్తిది హత్యగా పోలీ సులు నిర్ధారించారు,హత్య కేసులో మృతుని భార్య తో పాటు మరోక ఐదుగురిని కరీంనగర్ సిసిఎస్ పోలీసులు గురు వారం అరెస్టు చేశారు,కరీంనగర్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం గురువారం వివరాలను వెల్లడించారు,కత్తి సురేష్ (36),అనే వ్యక్తి కరీంనగర్ సప్తగిరి కాలనీలో నివసిస్తూ ప్రైవేట్ డ్రైవర్ పనిచేస్తు జీవనం కొనసాగిస్తున్నాడు,కత్తి సురేష్ కు మౌనికకు 2015లో ప్రేమ వివాహం జరిగింది, వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.సుమారు తొమ్మిది నెలల క్రితం మౌనిక సెక్స్ వర్కర్ వృత్తిలో ప్రవేశించింది.ఈ క్రమంలో ఆమెకు దొమ్మాటి అజయ్‌తో పరిచయం ఏర్పడి అక్రమ సంబంధం కొనసాగించింది. భర్త తరచుగా డబ్బు కోసం వేధించడంతో భరించలేక మౌనిక అతడిని అంతమొందించాలని నిర్ణయించు కుంది. దీంతో మౌనిక తన బంధువు,సహ-సెక్స్ వర్కర్ అయిన శ్రీజతో (32) తో ఈ విషయాన్ని చర్చించి భర్తను మర్డర్ చేయాలని ప్లాన్ వేసింది ,పోతు శివ కృష్ణ (27),దొమ్మాటి అజయ్ (28),నల్ల సంధ్య అలియాస్ వేముల రాధ (39)ల సహకారంతో పక్కాగా ప్లాన్ వేసి హత్య చేశారు,మొదటి ప్రయత్నంలో సురేష్ తినే భోజనంలో 15 వయాగ్రా మాత్రలను కలిపి హత్య చేద్దామని విఫలమయ్యారు ,తర్వాత సెప్టెంబర్ 9న సురేష్ కు మద్యంలో నిద్ర మాత్రలు కలిపి తాగించి అపస్మారక స్థితిలోకి వెళ్లిన తర్వాత చీరతో మెడకు ఉరివేసి హత్యకు పాల్పడ్డారు,సురేష్ మరణాన్ని నిర్ధారించుకున్న తర్వాత మౌనిక తన అత్తమామలకు ఫోన్ చేసి లైంగిక చర్య సమయంలో తన భర్త స్పృహ కోల్పోయాడని తప్పుదోవ పట్టించింది కుటుంబ సభ్యులు అతడిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు అప్పటికే మరణించినట్లు ప్రకటించారు. అనుమానాస్పద స్థితి కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తును తమదైన శైలిలో విచారించగా అసలు విషయం తేలింది,ఈ కేసును ఛేదించడంలో కృషి చేసిన కరీంనగర్ టౌన్ ఏసీపీ వెంకటస్వామి,టూటౌన్ ఇన్స్పెక్టర్ సృజన్ రెడ్డిని పోలీస్ కమిషనర్ అభినందించారు,

## క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా కేసుల పరిష్కార శాతాన్ని పెంచాలి

### ర్యాష్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠినంగా వ్యవహరించాలి

### వేములవాడ సబ్ డివిజన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బీ గీత వేములవాడ సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు మొదటగా పోలీస్ స్టేషన్ల వారిగా పెండింగ్ కేసుల వివరాలు,నమోదు అయిన కేసులలో నేరస్థులఅరెస్టు, దర్యాప్తు,సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులు, స్టేషన్ల పరిధిలో నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై ఎస్పీ అధికారులతో సమీక్షా జరిపారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా కేసుల పరిష్కార శాతాన్ని మరింతగా పెంచి నిందుతులకు శిక్షలు పడే విధంగా కృషి చేయాలన్నారు.ప్రతి రోజు పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా అధికారులు సిబ్బంది పట్టణాలు, గ్రామాలు సందర్శిస్తూ ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ గ్రామాల్లో ఏ చిన్న సంఘటన జరిగిన త్వరగా ఉన్నతాధికారులకు చేరేలా ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలని,ప్రజల భద్రత,నేరాల నియంత్రణలో ప్రతి పోలీస్ అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు.జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి,భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారుప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,మైనర్ డ్రైవింగ్ చేస్తూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈసమావేశంలో వేములవాడ అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి ఐపిఎస్., సి.ఐ లు వీరప్రసాద్,శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, ఆర్.ఐ లు మధుకర్, రమేష్, యాదగిరి,ఎస్.ఐ కు,ఐటి కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## రేపు జరగబోయే బంద్ పిలుపుకు ప్రతి ఒక్కరు సహరించాలి



**సుల్తానాబాద్ అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి)** జనాభాపరంగా అధిక శాతం ఉన్న బీసీలమైన మనం ఐక్యంగా ఉండి పార్టీలకతీతంగా 42 శాతం రిజర్వేషన్ సాధించేంతవరకు పోరాటం చేయాలని బీసీ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక వైశ్య భవన్ లో జరిగిన బిసి జేఏసీ రౌండ్ టేబుల్ సమావేశానికి పార్టీలకతీతంగా బీసీ నేతలందరూ హాజరై మాట్లాడారు. 10 శాతం లేని అగ్రవర్ణాలు రాజ్యాధికారాన్ని, తమ 2చేతుల్లోకి తీసుకుంటుంటే,మన ఓట్లతో మనమేఐక్యతను దెబ్బ తీసుకుంటున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. బీసీలకు రాజకీయ రంగంలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 18న ఇచ్చిన బంధు పిలుపును విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్క బీసీ బిడ్డ కదిలి రావాలని పిలుపునిచ్చారు. రాజ్యాధికార లక్ష్యమే ధ్యేయంగా బీసీలంతా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని, బీసీ ఉద్యమం తెలంగాణ ఉద్యమం లాగా ఉధృతం చేయాలని వారు పేర్కొన్నారు. జిల్లా బిసి జేఏసీ చైర్మన్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించగా, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ గుర్రాల మల్లేశం, మాజీ మార్కెట్ చైర్మన్ లు బుర్ర శ్రీనివాస్ గౌడ్, సాయిరి మహేందర్, మాజీ ఎంపిటీసీ సభ్యులు సూ ర శ్యాం, బిజెపి మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్,మొలుగూరి అంజయ్య గౌడ్, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, కూకట్ల నాగరాజు, గజ బీన్ కార్ పవన్, కూ కట్ల గోపి, కర్రే కుమార్, వేగోళం శంకర్ గౌడ్, తాడూరి శ్రీమాన్, దీకొండ భూమేష్,వేగోళం అబ్బయ్య గౌడ్, కందుకూరి ప్రకాష్ రావు, మియాపురం శ్రీనివాస్, పొన్నం చంద్రయ్య గౌడ్, బోయిని ముత్యాలు, భూమయ్య తో పాటు బీసీ నేతలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

### ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ



**మానకొండూర్ అక్టోబర్16(ప్రజా జ్యోతి)** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం మానకొండూర్ మండలం నిజాయితీగూడెం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జాప్యం జరగకూ దదన్నారు. నిర్ణీత గడువులోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలన్నారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టని వారి ఇళ్లను రద్దు చేసి అర్హులైన లబ్ధిదారులకు ఇస్తామని ఆయన స్పష్టం చేశారు.బిల్లుల చెల్లింపుల్లో ఎలాంటి జాప్యానికి తావులేదని, ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు.

**మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నిజాయితీగూడెం గ్రామానికి చెందిన సామంతుల శ్రీనివాస్ కుటుంబాన్ని గురువారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. శ్రీనివాస్ కరీంనగర్ నుంచి స్వగ్రామం నిజాయతీ గూడెం కు బైక్ పై వస్తుండగా, చెంజర్ల వద్ద ఫ్లైవర్ పై ఎదురుగా వస్తున్న కారు ఢీకొనడంతో ఫ్లైవర్ పై నుంచి ఎగిరి కింద పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడని తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి చలించిపోయారు. బాధిత కుటుంబాన్ని ధైర్యంగా ఉండాలని, అన్ని విధాలుగా తోడుంటామని ఎమ్మెల్యే వారికి భరోసానిస్తూ ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట మానకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రాచారి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కుంబం చిరంజీవి, గ్రామ తాజా మాజీ సర్పంచ్ బోళ్ల మురళీధర్, పార్టీ నాయకులు రామిడి తిరుమల్ రెడ్డి, సాయిరి దేవయ్య, కానిగంటి మల్లికార్జున్, గొల్లెన కొమురయ్య, బుర్ర చంద్రాకర్, కనకం కుమార్, గుజ్జ ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

# యూబిట్ కాయిన్ ప్రధాన నిందుతుడు అరెస్ట్

**మెటా ఫండ్ పేరుతో ఆన్లైన్ కాయిన్ మోసం - రూ.25 నుంచి 30 కోట్ల వరకు మోసపోయిన బాధితులు**

**ప్రజలు ఇన్వెస్ట్ మెంట్ స్కాంలను నమ్మొద్దు - బిట్ కాయిన్ బాధితులు ఉంటే ధైర్యంగా ముందుకు రాండి**

**సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలు పోలీసులకు తెలుపండి - కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం**




**కరీంనగర్ క్రైం,అక్టోబర్ 16,ప్రజాజ్యోతి**

యూబిట్ కాయిన్,మెటా ఫండ్ ఆన్లైన్ కాయిన్ పేరుతో రూ.25 నుంచి 30 కోట్ల వరకుమోసాలకు పాల్పడిన ప్రధాన నిందుతుడు వరాల లోకేశ్వర్ రావు ను గురువారం కరీంనగర్ సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారు,ఈ సందర్భంగా పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం వివరాలు వెల్లడించారు,మేడ్చల్ జిల్లా,మల్కాజ్ గిరి,పివిఎన్ కాలనీకి చెందిన వరాల లోకేశ్వర్ రావు,(32),సాఫ్ట్వేర్ అప్లికేషన్ డెవలప్మెంట్లో నైపుణ్యం కలిగి గతంలో బిట్కాయిన్ ఆన్లైన్ వంటి డిజిటల్ కరెన్సీలలో పెట్టుబడి పెట్టేవాడు.2024లో అతని తండ్రి స్నేహితుడు కరీంనగర్లో నివసిస్తున్న తులసి ప్రకాష్ ను లోకేశ్వర్ రావు కలిశాడు,కరీంనగర్లో యుబిట్ కాయిన్ ఉపయోగించి ఆన్లైన్ పెట్టుబడుల ద్వారా చాలా మంది డబ్బు సంపాదిస్తున్నారు.మిమ్మల్ని వారికి పరిచయం చేస్తాను అని అన్నాడు,లోకేశ్వర్ రావు కరీంనగర్కు వచ్చి తులసి ప్రకాష్ ,అతని సన్నిహితులు బూర్ శ్రీధర్, దాసరి రాజు,దాసరి రమేష్,కట్ల సతీష్లను కలిశారు ప్రజలు ఆన్లైన్లో సులభంగా డబ్బు సంపాదించడానికి ఆసక్తి చూపుతున్నారని గమనించిన లోకేశ్వర్రావు ఒక ప్రణాళికను రూపొందించారు, యుబిట్ లాంటి నకిలీ నాణెం సృష్టించి,దానిని 'మెటా ఫండ్' అని పిలుద్దాం.ఎవరైనా 90,000 పెట్టుబడి పెడితే మేము వారికి 1,000 నాణేలను ఇస్తాము కొన్ని నెలల్లో వాటిని మూడు రెట్లు విలువకు అమ్మవచ్చని హామీ ఇచ్చాడు, కానీ పెట్టుబడి పెట్టిన డబ్బును ఎవరికీ ఇవ్వమని మేము అన్నింటినీ ఉంచుకుంటామని తెలుపగా మరికొందరు ఈ ప్రణాళికకు అంగీకరించారు.దీని ప్రకారం లోకేశ్వర్రావు "మెటా ఫండ్" అనే నకిలీ ఆన్లైన్ యాప్ నకిలీ నాణేలను సృష్టించాడు ఏప్రిల్ 4, 2024న హైదరాబాద్లోని షామీర్పేటలోని ఒక రిసార్ట్లో ఒక యాంకర్ ద్వారా దానిని ప్రారంభించాడు.యాప్ను ప్రచారం చేయడానికి, నిందితులు జగిత్యాల, హైదరాబాద్ నుండి అనేక మంది ఏజెంట్లను నియమించారు, అధిక రాబడి వస్తుందని ప్రజలను ఒప్పించారు.కింగ్పిన్ వరాల లోకేశ్వర్రావు రూపొందించిన ప్రణాళికను అనుసరించి,తులసి ప్రకాష్, బూర్ శ్రీధర్, దాసరి రాజు, దాసరి రమేష్,కట్ల సతీష్ తమ ఏజెంట్ల ద్వారా ప్రజలను మోసం చేశారు.వారి మాటలను నమ్మి, కరీంనగర్కు చెందిన బస్కర్ నాయక్ రూ.15 లక్షల రూపాయలను,దాదాపు 450 మంది బాధితులు రూ. 25 కోట్ల నుండి రూ. 30 కోట్ల వరకు పెట్టుబడి పెట్టారు.బాధితులను ఆకర్షించడానికి, నిందితులు వారిని లగ్జరీ హెూటళ్ళు, రిసార్ట్స్, గోవా,విదేశాలకు తీసుకెళ్లి, మద్యం విలాసవంతమైన వినోదాన్ని ప్రలోభాలకు గురిచేశారు.బాధితుల నుండి సేకరించిన డబ్బును నగదు రూపంలో తీసుకొని వారి ఖాతాల్లో జమ చేశారు.ఆ తర్వాత వారు బాధితుల పేర్లతో ఆన్లైన్ ఐడీలను సృష్టించి, నకిలీ నాణేలను కేటాయించారు,కానీ డబ్బును ఉపసంహరించుకోలేని విధంగా యాప్ను రూపొందించారు. చివరికి, యాప్ను ఆన్లైన్ ప్లాట్ఫామ్ల నుండి తొలగించారు,బాధితులను పూర్తిగా మోసం చేశారు.ఫిర్యాదుల ఆధారంగా, కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్, కరీంనగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసులు నమోదయ్యాయి.ప్రాథమిక దర్యాప్తులో, తులసి ప్రకాష్, బూర్ శ్రీధర్, దాసరి రాజు, దాసరి రమేష్, కట్ల సతీష్లను అరెస్టు చేసి రిమాండ్ చేశారు.ఎవరైనా అధిక రాబడిని హామీ ఇచ్చి ఆన్లైన్లో పెట్టుబడి పెట్టమని అడిగితే జాగ్రత్తగా ఉండాలని సీపీ పేర్కొన్నారు,మోసపూరిత యాప్లు,సోషల్ మీడియా లింక్లు లేదా అనుమానాస్పద పెట్టుబడి పథకాల ద్వారా తప్పుదారి పట్టవద్దని అటువంటి మోసాలలో ఎవరైనా పాల్గొంటున్నారని మీకు తెలిస్తే, వెంటనే డయల్-100/1930 (సైబర్ హెల్ప్లైన్) లేదా మీ సమీప పోలీస్ స్టేషన్కు తెలియజేయాలని పోలీస్ కమిషనర్ కోరారు ,ఈ కార్యక్రమంలో సిసిఎస్ ఇన్స్పెక్టర్ ప్రకాష్, ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు,

# అత్యుత్తమ సేవలు అందిస్తున్న సిబ్బందికి ప్రత్యేక అభినందనలు

**వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్**

**రాష్ట్రంలోనే అత్యుత్తమ ఆసుపత్రులలో ఒకటిగా నిలిచిన పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి**

**నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలి**

**పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి ఆకస్మికంగా తనిఖీ చేసిన కమీషనర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), అక్టోబర్-16:-** రోగులకు అత్యుత్తమ సేవలు అందిస్తున్న పెద్దపెల్లి జిల్లా ఆసుపత్రి సిబ్బందిని వైద్య విధాన్ పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. గురువారం వైద్య విధాన్ పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్య విధాన్ పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని ఆసాంతం పరిశీలించి రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవల గురించి వివరాలు తెలుసుకున్నారు. పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో వైద్య సేవలు గణనీయంగా పెరిగినందున మెడికల్ సూపరింటెండెంట్, వైద్యులు సిబ్బంది ను కమిషనర్ ప్రశంసించారు. రాష్ట్రంలోనే అత్యుత్తమ ఆస్పత్రులలో ఒకటిగా పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి ప్రదర్శన నిలుస్తుందని, ఇదే స్ఫూర్తి భవిష్యత్తులను కొనసాగించాలని కమిషనర్ సూచించారు. జిల్లా ఆస్పత్రిలో వైద్యులంతా సకాలంలో విధులకు హాజరవుతూ ఔట్ పేషెంట్ సేవలలో పాల్గొనాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు.నూతన ఆస్పత్రి భవన నిర్మాణ పనులను పరిశీలించి కాంట్రాక్టర్కు వేగవంతంగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని తెలిపారు. పెద్దపల్లి జిల్లా ఆస్పత్రిలో అందుతున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ పర్యటనలో కమిషనర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న మూసివేతపై భక్తుల గందరగోళం

**సమ్మక్క, శివరాత్రి వరకు దర్శనాలు కొనసాగించాలి**

**బీఆర్ఎస్ నేతలు చెల్మెడ, వినోద్ కుమార్**



**వేములవాడ, అక్టోబర్ 16, (ప్రజాజ్యోతి):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనం సమ్మక్క సారలమ్మ, మహా శివరాత్రి వరకునిరంతరంగా కొనసాగాలని బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు,మాజీ పార్లమెంట్ సభ్యుడు బోయినపల్లి వినోద్కుమార్ అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.ఈ సందర్భంగా చల్మెడ లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ రాజన్న ఆలయాన్ని మూసివేస్తున్నారని వస్తున్న ప్రకటనలు భక్తుల్లో గందరగోళం సృష్టిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజన్న దర్శనం ఎల్ఈడీ స్క్రీన్పై చూపిస్తామని, ప్రచార రథంపై దేవుడిని ఎలా చూపిస్తారని, ప్రచార రథం చుట్టూ భక్తులు తిరగాలా అని ప్రశ్నించారు.భక్తుల మనోభావాలను గౌరవిస్తూ, జాతరలు ముఖ్యంగా సమ్మక్క -సారక్క, మహాశివరాత్రి వరకు ఆలయాన్ని మూసివేయకుండా దర్శనం నిరంతరంగా కొనసాగించాలన్నారు.రాజన్న ఆలయం చుట్టుపక్కల 5 వేలకుపైగా చిరు వ్యాపారులు తమ జీవనోపాధి సాగిస్తున్నారనీ, ఆలయం మూసివేతతో వారి జీవితాలు దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. అప్పులు చేసి షాపులు నడుపుతున్న వ్యాపారులు తీవ్ర ఆర్థిక కష్టాల్లో పడతారు అని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరంమాజీ ఎంపీ బోయినపల్లి వినోద్కుమార్ మాట్లాడుతూ రాజన్న ఆలయం పురాతన కట్టడం కావడంతో కాంక్రీటు నిర్మాణాలు కాకుండా కృష్ణ శిలలతో రాతి కట్టడాలే నిర్మించాలని సూచించారు. యాదాద్రి ఆలయాన్ని కేసీఆర్ నల్లరాతితో అద్భుతంగా నిర్మించిన విషయం అందరికీ తెలిసిందే అని అన్నారు. రాజన్న ఆలయాన్నీ ఆ శైలిలోనే అభివృద్ధి చేయాలి అన్నారు. ఆలయ విస్తరణలో భూసేకరణ సమయంలో ఒక్కో ఎకరాకు రూ.93 లక్షల పరిహారం చెల్లించి 35 ఎకరాల మేర విస్తరణ జరిపినది కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం కాలంలోనేనని గుర్తు చేశారు.ఆలయ అభివృద్ధి ఎంత వ్యయంతో జరుగుతుందో, ఎందుకు స్పష్టత ఇవ్వడం లేదని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ను ప్రశ్నించారు. భక్తుల సౌకర్యాలకే ప్రాధాన్యం ఇవ్వాలనీ, ముందుగా క్యూ కాంప్లెక్స్, అన్నదాన సత్రాలు నిర్మించాలన్నారు. గర్భగుడిలో పిల్లర్లు తీయడం, పెద్ద మెషిన్లతో తవ్వకాలు చేయడం వల్ల ఆలయానికి పగుళ్లు వస్తే బాధ్యత ఎవరిదని నిలదీశారు.జాతరలను దృష్టిలో ఉంచుకుని మూడు నెలల తర్వాతే అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. రాజన్న దర్శనం భక్తులకు నిరంతరంగా కొనసాగిస్తూ వారి మనోభావాలను కాపాడాలని మీడియా ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు గూడూరు ప్రవీణ్, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, పట్టణ మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు, నరాల శేఖర్, జోగిని శంకర్, కొండ కనుకయ్య, వెంగళ శ్రీకాంత్ గౌడ్, రూరల్ మండల అధ్యక్షుడు గోసుకుల రవి, నాయకులు కటకం మల్లేశం, గణేష్, వెంకట్ రెడ్డి, హింగే కుమార్, సందీప్, సాయి, రఫీ, గోపి, మధు,



అరుణ్, తంపుల సుమన్, పసుల అంజి, అర్బన్ నాగుల రాము గౌడ్, రెహమాన్, స య్యద్, నాయకులు రమేష్ రావు, ప్ర తాప తదితరు లున్నారు.

## కష్టించి పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దు

**త్వరలోనే కొనుగోలు సెంటర్లను ప్రారంభిస్తాం**

**చిగురుమామిడి సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి**



చిగురుమామిడి అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి) రైతులు కష్టించి పండించిన వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని ,త్వరలోనే ప్రభుత్వం తరపున ఏర్పాటు చేస్తున్న కొనుగోలు సెంటర్లను ప్రారంభిస్తామని చిగురుమామిడి సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి తెలిపారు. కొనుగోలు సెంటర్లను ప్రారంభించాలంటూ పలు పత్రికలతోపాటు మీడియాలో వచ్చిన కథనంపై గురువారం చైర్మన్ రమణారెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ రైతులు సమన్వయం పాటించాలని కోసిన వరి పంటను ఆయా గ్రామాల్లోని కొనుగోలు సెంటర్లకు తీసుకువెళ్లి ఆరబెట్టాలని కోరారు.వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి అధికారుల ఆదేశాల మేరకు త్వరలోనే సెంటర్లను ప్రారంభిస్తామన్నారు. రైతులు ఎంతో ఆశతో పంట వేసి తక్కువ రేటుకు పచ్చివడ్లను విక్రయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కొనుగోలు సెంటర్లు ఏర్పాటు చేస్తున్న గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు రమణారెడ్డి పేర్కొన్నారు.

## చరిత్రలో నిలిచేలా బందును విజయవంతం చేయాలి

**-తెలంగాణ బీసీజేఏసీ నేతల పిలుపు**




**పెద్దపల్లి జిల్లా:ప్రతినిధి, (ప్రజా జ్యోతి), అక్టోబర్16:** బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన తాత్కాలిక ఉత్తర్వులను నిరసిస్తూ ఈనెల 18న తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్?ను విజయవంతం చేయాలని తెలంగాణ బీసీజేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. గురువారం ప్రెస్ క్లబులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జాతీయ బీసీ విద్యార్థిసంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి పల్లె హరికృష్ణయాదవ్, జాతీయ బిసివిద్యార్థి సంఘం జిల్లాఅధ్యక్షులు మల్యాల సంజీవ్ గౌడ్ మాట్లాడుతూ, ఆర్టీసీ యాజమాన్యం బస్సులు నడపవద్దని, విద్యాసంస్థలు మూసివేయాలని, వ్యాపార సముదాయాలు స్వచ్ఛందంగా బంద్ పాటించాలని కోరారు. బహుజనుల ఆగ్రహ సెగ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలిసేలా చారిత్రక ఘట్టంలో ప్రతీ బిసి పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. అన్ని రాజకీయ పార్టీలు బందులో పాల్గొనేలా ఒప్పిస్తామన్నారు. బిసి రిజర్వేషన్లకు మద్దతు ఇవ్వని పార్టీలకు బీసీల ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీనాయకులు రాజం మహంత కృష్ణయాదవ్, అలువాల రాజేందర్, సన్నిహిత్ యాదవ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశలోనే మాదకద్రవ్యాలకు రూపుమాపుదాం

**-మాదక ద్రవ్యాలపై చిత్రలేఖన పోటీలు**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్16, (ప్రజాజ్యోతి): విద్యార్థి దశ నుంచే మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పించాలని, డ్రగ్ లేని సమాజ స్థాపనకోసం ప్రతిఒక్కరు కృషి చేయాలని పెద్దపల్లి పట్టణ రెండవ ఎస్ఐ నరేష్ అన్నారు. పెద్దపల్లి పట్టణంలోని మహాత్మా జ్యోతిభాపూలే గురుకుల పాఠశాలలో నశాముక్త్ భారత్ అభియాన్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్ పై చిత్రలేఖన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతుల ప్రధానం చేసిన అనంతరం ఎస్ ఐ మాట్లాడారు. కాలుష్యంతో చెట్లు అంతరించి పోతున్నట్టుగా మాదక ద్రవ్యాలకు బానిసై మనుషులపై డ్రగ్స్ ప్రభావాన్ని చూపెట్టేలా పిల్లలను వేసిన బొమ్మలను చూపిస్తూ విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు బాగా చదువుకొని జీవితంలో ఎదగాలని, తల్లిదండ్రులకు, గురువులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని చదువుతోనే సమాజంలో పేరు, గుర్తింపులు వస్తాయని తెలుపుతూ తన చిన్ననాడు పడిన కష్టాలను, చదివిన జ్ఞాపకాలను, తోడ్పాటు. అందించిన తల్లిదండ్రులను, స్నేహితులను గుర్తుచేసుకున్నారు ఎస్ఐ నరేష్, అనంతరం చిత్రలేఖన పోటీల్లో మొదటి బహుమతి సాధించిన సాత్విక, రెండవ బహుమతి అక్షయ, మూడవ బహుమతి ఇందు లకు బహుమతులను అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మణిదీప్తితోపాటు ఉపాధ్యాయ సిబ్బంది. మహిళా సాధికారత సంస్థ జనరల్ స్పెషలిస్ట్ సుచరిత తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంఘం బలోపేతానికి పటిష్ట చర్యలు



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి),అక్టోబర్ 16:** బీసీ సంఘం బలోపేతానికి పటిష్టమైన చర్యలు తీసుకుంటామని బీసీ సంక్షేమ సంఘం నాయకులు తెలిపారు.పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో గురువారం మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ ఆదేశాల మేరకు నూతన నియామకాలు చేపట్టామని అన్నారు.బిసిల సత్తా చాటేందుకు ఐక్యంగా ముందుకు సాగుదామని ప్రతిన బూనారు.సంఘం జిల్లా అధ్యక్షులు కందుల సదాశివ్ ఆధ్వర్యంలో,రాష్ట్ర జనరల్ సెక్రటరీ సురేష్ గౌడ్,బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి మండల అధ్యక్షులు సింగారపు రవికుమార్ యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి కందుల అశోక్ పటేల్ సమక్షంలో నియామక పత్రాలు అందజేశారు.బీసీ సంక్షేమ సంఘం జిల్లా సలహాదారులుగా మంద భాస్కర్ యాదవ్,జిల్లా ఉపాధ్యక్షులుగా దాసరి కొమురయ్య యాదవ్,జిల్లా యూత్ అధ్యక్షులుగా గోవిందుల ఎల్ల స్వామి,ఎలిగేడు మండల అధ్యక్షులుగా బింగి రాజు,మండల యూత్ అధ్యక్షునిగా మొలుగూరి పరశురామ్ గౌడ్,జూలపల్లి మండల జనరల్ సెక్రటరీగా అమిటిషెట్టి శ్రీనివాస్,కనగర్తి గ్రామ అధ్యక్షులు పారిపెల్లి తిరుపతి, నాగులపల్లి గ్రామ అధ్యక్షులు కందుకూరి వెంకటయ్య, ఉపాధ్యక్షులు అమీరిశెట్టి రాజారెడ్డి లని నియమించారు.బీసీల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తామని,బీసీల హక్కులకై పోరాడుతామని నూతనంగా నియామకమైన వారు తెలిపారు.

# ప్రజాసేవలో వాలంటీర్లు అందిస్తున్నసేవలు మరువలేనివి

**-గౌరవవేతనం అందించిన యాదవనేతలు**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి), అక్టోబర్16:** ప్రభుత్వ సంస్థల్లో వాలంటీర్లుగా సేవలందిస్తున్న వారికి తగిన గుర్తింపు లభించాలని యాదవ చారిటబుల్ ట్రస్ట్ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. పెద్దపల్లి ప్రధాన ఆసుపత్రిలో వాలంటీర్లుగ్గా సేవలందిస్తున్న నలుగురికి యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం రూ.4వేల అయిదువందలు చొప్పున గౌరవవేతనం అందించారు. ఈసందర్భంగా మాజీ జెడ్పిటీసి గంట రాములుయాదవ్, అఖిల భారత యాదవమహాసభ జిల్లా అధ్యక్షుడు మేకల మల్లేశం యాదవ్, ట్రస్ట్ అధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ, వాలంటీర్లు ప్రజాసేవలో చూపుతున్న అంకితభావం ప్రశంసనీ యమని తెలిపారు. భవిష్య త్తులో కూడా సేవా కార్యక్ర మాలను మరింత విస్తృతంగా కొనసాగించాలని ఆకా ఒక్షను వెలుబుచ్చారు. గౌరవవేతనం అందించడంలో సహకరి చిన గంట రాములుయాదవ్, మేకల మల్లేశంయాదవ్, సందనవేని రాజేందర్ యాదవ్, గొడుగు రాజకుమార్ యాదవ్ తదితరులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి గొడుగు రాజ్ కుమార్ యాదవ్, సభ్యులు బత్తిని లక్ష్మణ్ యాదవ్, మేకల కొమురయ్య యాదవ్, మల్లెత్తుల నాగరాజుయాదవ్ పాల్గొన్నారు.

# వార్డు అధికారులు అంకిత భావంతో పని చేయాలి

## రామగుండం కార్పొరేషన్ కమిషనర్ అరుణశ్రీ



**గోదావరిఖని , అక్టోబర్ 16(ప్రజా జ్యోతి)**
ప్రజలకు మున్సిపల్ సేవలు సమర్ధంగా అందించడానికి వార్డు అధికారులు మరింత అంకిత భావంతో పని చేయాలని అదనపు కలెక్టర్ రామగుండం కార్పొరేషన్ కమిషనర్ జె.అరుణ శ్రీ విజ్ఞప్తి చేశారు. కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం వార్డు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ ఆస్తి పన్ను,ట్రేడ్ లైసెన్స్ ఫీజులు లక్ష్యం ప్రకారం వసూలు చేయాలని సూచించారు.భారీ బకాయలు ఉన్న వారికి రెవెన్యూ రికవరీ చట్టం కింద నోటీసులు జారీ చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు.డివిజన్ లో పారిశుద్ధ్య నిర్వహణ పటిష్టంగా జరిగేలా చూడాలని,మున్సిపల్ సేవలకు సంబందించి గమనించిన సమస్యలు,ప్రజలు దృష్టికి తెచ్చిన ఇబ్బందులను త్వరితగతిన సంబందిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారమయ్యేలా చూడాలని,నిషేధిత ప్లాస్టిక్ వినియోగిస్తున్నట్లు గుర్తిస్తే మెటీరియల్ స్వాధీనం చేసుకొని జరిమానా విధించాలని,బహిరంగ ప్రదేశాలలో చెత్త వేసిన వారి నుండి అపరాధ రుసుం వసూలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ సమావేశంలో కార్పొరేషన్ అదనపు కమిషనర్ మారుతి ప్రసాద్,అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు,ఆర్ ఓ ఆంజనేయులు,సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ ఆర్ ఐ లు శంకర్ రావు,ఖాజా పాల్గొన్నారు.

# ఎరుకలజాతి ప్రజలకోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

## -ఎరుకల ప్రజాసమితి రాష్ట్రాధ్యక్షుడు తిరుపతి

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి), అక్టోబర్16:**
ఎరుకలజాతి ప్రజలకు ఉద్యోగ, ఉపాధి, రాజకీయ అవకాశాలు కల్పించాలని తెలంగాణ ఎరుకల ప్రజాసమితి రాష్ట్ర అధ్యక్షుడు కెమసారం తిరుపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెద్దపల్లి ప్రెస్ క్లబులో జిల్లాఅధ్యక్షుడు మానుపాటి రవి, రాష్ట్రఉపాధ్యక్షులు మానుపాటి శ్రీనివాస్ ఆద్వర్యంలో గురువారం జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, పందుల సంఖ్యను తగ్గించడంలో భాగంగా వాటిని చంపడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. పందులను చంపడం నిలిపివేయాలని అధికారులను కోరారు. పందుల పెంపకముదారులకు ఒక్కొక్కరికి 10గుంటల చొప్పున స్థలం ఇప్పించాలని, కమ్యూనిటీ హాల్ కట్టించాలని, ఎరుకల నిరుద్యోగులకు మున్సిపల్ శాఖలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు ఇవ్వాలని, బ్యాంకులకు సంబందం లేకుండా కుటుంబానికి రూ.10లక్షల రుణాలు




అందించాలన్నారు. ప్రభుత్వ కమర్షియల్ భవనాల్లో షట్టర్లు కేటాయించాలని, ప్రతీ జిల్లా కేంద్రంలో ఏకలవ్య పాఠశాలలు ఏర్పాటు చేయాలని, ప్రత్యేక ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.5వందలకోట్లు నిధిని విడుదల చేయాలని ఆయన అల్టిమేటం ఇచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు తిరుపతి, సంపత్, లోకిని రాజయ్య, రేవెళ్ళి శీనయ్య, సార్ల రాజయ్య, కుర్ర శంకర్, మానుపాటి సంపత్, లోకిని సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ఓటర్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి







**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి**
పెండింగ్ ఓటర్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్నారు.జిల్లా కలెక్టర్లతో గురువారం రాష్ట్ర సీఈఓ సుదర్శన్ రెడ్డి, ఓటర్ జాబితా సంబంధించి పలు అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కరీంనగర్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్ కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.బూత్ స్థాయి అధికారుల నియామకం, నూతన ఓటర్లకు ఓటర్ కార్డుల పంపిణీ వంటి పలు అంశాలపై కలెక్టర్ లకు సీఈఓ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ జాబితా సంబంధించి పెండింగ్ దరఖాస్తులు ఎక్కడైనా ఉంటే కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టి వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం పెండింగ్ ఫారం 6, 7, 8 దరఖాస్తులకు సంబంధించి, నోటీస్ పీరియడ్ జారీ చేసిన 7 రోజుల లోగా పరిష్కరించాలని అన్నారు. జిల్లాలో ప్రతి పోలింగ్ బూత్ కు బూత్ స్థాయి అధికారి (బి.ఎల్.ఓ.) నియామకం పూర్తి కావాలని, బిఎల్ఓ లకు ఐడి కార్డులు జారీ చేయాలని అన్నారు. నూతన ఓటర్లకు ఓటర్ ఐడి కార్డుల పంపిణీ ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేయాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, అధికారులు, పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షునికి బీఆర్ఎస్ నేత చెల్మెడ సన్మానం

**వేములవాడ, అక్టోబర్ 16, (ప్రజాజ్యోతి):**



వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన గుడిసె సదానందంను గురువారం బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీ నరసింహారావు తన క్యాంపు కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా చల్మెడ లక్ష్మీ నరసింహారావు మాట్లాడుతూ గుడిసె సదానందం బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బాధ్యతలు హర్షణీయమని కొనియాడారు. న్యాయవాదుల సమస్యల పరిష్కరంకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు రామతీర్థపు రాజు, నిమ్మశెట్టి విజయ్, గోష్కుల రవి, సిరిగిరి రాంచందర్, గోలి మహేష్,జోగిని శంకర్,వెంకట్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్,సత్తిరెడ్డి, నీరటి మల్లేశం, సందీప్, పందుల శ్రీనివాస్, ఆసద్, రాకేష్, రావికంటి, దేవరాజు,చింతపంటి సాయి, సుంకపాక రాజు పాల్గొన్నారు.

# పేదల ఆత్మ గౌరవానికి ప్రతీక ఇందిరమ్మ ఇళ్లు

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ, అక్టోబర్ 16, (ప్రజాజ్యోతి):**



ఇందిరమ్మ ఇల్లు పేద ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీక అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలోని బస్ డిపో వద్ద గల 144 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గృహ నిర్మాణ ఆర్ అండ్ బి మున్సిపల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.వారు మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ దశలో ఉన్నాయని అన్నారు. రాష్ట్రంలోని నిరుపేదలు, గూడు లేనివారు ఆత్మగౌరవంతో బతకాలనే ఆలోచనతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని నిర్ణయించిందనీ తెలిపారు.గత ప్రభుత్వం పది సంవత్సరాలపాలనలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం చేయలేదని అన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పినట్లుగా పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చెసి నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందనీ తెలిపారు.బస్ డిపో వద్ద 144ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఇప్పటికే గతంలో మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. వాటి నిర్మాణం కోసం టెండర్ పక్రియ పూర్తి చేసి త్వరలోనే నిర్మాణాలను డిసెంబర్ 15 లోపు పూర్తి చేయాలని అధికారులకు విప్ సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అన్వేష్, గృహ నిర్మాణ శాఖ పిడి శంకర్ ఆర్ అండ్ బి డిఈ శాంతయ్య, వరప్రసాద్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నేడే ఎస్ జి ఎఫ్ పెద్దపల్లి జిల్లా స్థాయి టేబుల్ టెన్నిస్ క్రీడా పోటీలు

**సుల్తానాబాద్ ,(ప్రజా జ్యోతి), అక్టోబర్ 16:**
ఎస్ జి ఎఫ్ పెద్దపల్లి జిల్లా స్థాయి టేబుల్ టెన్నిస్ క్రీడా పోటీలు సుల్తానాబాద్ మండల కేంద్రంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో 17వ తేదీ శుక్రవారం నిర్వహిస్తున్నట్లు పెద్దపల్లి జిల్లా ఎస్ జి ఎఫ్ కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్ తెలిపారు.ఈ పోటీలు14,17 సంవత్సరాల బాల బాలికలకు నిర్వహించడం జరుగుతుందని,పోటీలలో పాల్గొనే క్రీడాకారులు 17వ తేదీ ఉదయం 9 గంటలకు ధ్రువీకరణ పత్రాలతో రిపోర్ట్ చేయాలని తెలిపారు.ఇతర వివరాల కోసం పిడి ప్రణయ్, వెంకటేష్, సత్యనారాయణ 9396540067, 9618336976 నెంబర్లను సంప్రదించాలని కోరారు.00

## అనాధాశ్రమ భవన నిర్మాణానికి రూ.16 వేలు విరాళం



మంథని అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి): మాతృదేవోభవ మానసిక వికలాంగుల అనాథశ్రమానికి ఎంఆర్ గ్రూప్స్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆ సంస్థ ప్రతినిధులు భవన నిర్మాణం కోసం రూ 16 వేల విరాళం అందజేశారు.మంథనికి చెందిన ఎంఆర్ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ ఉదయ్ కిరణ్, డైరెక్టర్లు పవన్, హర్ష వర్ధన్, కృష్ణ నాదర్ గుల్ కి చెందిన మాతృదేవోభవ మానసిక వికలాంగుల అనాధాశ్రమానికి వారు చేస్తున్న భూధన్ యజ్ఞం లో భాగంగా వారికీ రూ. 16,010 విరాళం గా అందించారు, ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు భూదన్ యజ్ఞం లో పాల్గొని తమవంతు సహాయంగా అనాధ ఆశ్రమ సొంత భవనం కొరకు ఆర్థిక సాయం అందించాలని డాక్టర్ ఉదయ్ కిరణ్ కోరారు.

## న్యాయం చేయాలని హాస్పిటల్ ముందు బాధిత కుటుంబం ఆందోళన



జమ్మికుంట,అక్టోబర్ 16 ( ప్రజాజ్యోతి ): జమ్మికుంట పట్టణంలోని సంజీవని హాస్పిటల్ ముందు గతంలో ఇదే ఆసుపత్రిలో అడ్మినిస్ట్రేటర్ గా పనిచేసిన పడాల కిరణ్ కుమార్ గౌడ్ తన కుటుంబ సభ్యులతో ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ గతంలో తాను సంజీవని ఆస్పత్రిలో లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టానని ఆసుపత్రి ప్రారంభించిన 14 నెలల తర్వాత తాను బయటకు వెళ్లిపోవడం జరిగిందని తనకు రావలసిన డబ్బులు లెక్క చూసి ఇవ్వాలని పలుమార్లు ఆస్పత్రి యజమాన్యాన్ని కోరినప్పటికీ వారు స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో గురువారం ఆస్పత్రి ముందు కిరణ్ కుమార్ గౌడ్ కుటుంబ సభ్యులతో ఆందోళనకు దిగారు. గతంలో పలుమార్లు డబ్బుల విషయంలో స్థానిక ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ లో కూడా చర్చలు జరిగినప్పటికీ వారి నుండి స్పందన రాలేదని తనకు న్యాయం చేయకపోతే కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటానని వెంటనే ఆస్పత్రి యజమాన్యం స్పందించి తనకు రావలసిన డబ్బులు వచ్చేలా అధికారులు ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని కోరారు. పడాల కిరణ్ కుమార్ గౌడ్ ఆసుపత్రి ముందు ఆందోళన వ్యక్తం చేస్తున్న సమయంలో అతని భార్య పెట్రోలు తన మీద పోసుకొని అంటించుకునే ప్రయత్నం చేయగా అక్కడ ఉన్న స్థానికులు అడ్డుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ ఘటన స్థలానికి చేరుకొని కిరణ్ కుమార్ గౌడ్ తో మాట్లాడి డాక్టర్లతో మాట్లాడి న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

## మడేలయ్యా దేవాలయ నిర్మాణానికి ఎంపీ బండి సంజయ్ భారీ విరాళం

**లక్ష రూపాయలు, బోరు మంజూరు - కృతజ్ఞతలు తెల్పిన రజక నాయకులు**



ఇల్లందకుంట, అక్టోబర్16 ( ప్రజాజ్యోతి ): ఇల్లందకుంట మండ లంలోని సిరిసేడు గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న శ్రీ మడేలయ్యా దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన కోసం కేంద్ర సహాయక మంత్రి బండి సంజయ్ లక్ష రూపాయల చెక్కుని రజక నాయకులకు బిజెపి నాయకులు ఆధ్వర్యంలో గురువారం అందజేశారు.ఈ సందర్భంగా రజక సంఘ నాయకులు మాట్లాడుతూ.. రజకుల ఆరాధ్య దైవం మడేలయ్యా దేవాలయ నిర్మాణం లో భాగంగా దేవుని విగ్రహాలు అడుగగానే లక్ష రూపాయలతో పాటు , బోరు మోటారు మంజూరు చేసిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కి తమ వెంట వచ్చిన బీజేపీ నాయకులు యండి షఫీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు యండి షఫీ,గ్రామ బూత్ అధ్యక్షులు గురుకుంట్ల సంజీవ్, కొక్కుల దేవేందర్, వడ్లకొండ జలపతి, జోడు సంపత్, శక్తి కేంద్రం ఇంచార్జ్ ఉప్పు దుర్గయ్య, మురహరి శంకర్, రేణుకుంట్ల కుమార్, కంపేట సంతోష్, మహంకాళి రమ, జవ్వాజి రవి, రజక నాయకులు ఎజ్జు రాజయ్య, కొంరాజు అంకూస్, చిరంజీవి, క్రాంతి, రాజు, ఆలయ కోశాధికారి ఆలేటి గణేష్, శ్రీను,తిరుపతి, ఎజ్జు వీరయ్య, ఓదెలు ,రమేష్ లు పాల్గొన్నారు.

# బీసీల బంద్‌కు పూర్తి మద్దతు

### బహుజనసేన రాష్ట్ర ఉపాధ్యక్షులు - తగరం శంకర్ లాల్



మంథని అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి): బీసీ సామాజిక వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18న బీసీ సంఘాలు సంయుక్తంగా తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బందు పిలుపుకు పూర్తి మద్దతును తెలియ జేస్తున్నట్లు బహుజనసేన రాష్ట్ర ఉపాధ్యక్షులు తగరం శంకర్ లాల్ తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వాస్తవానికి తక్కువే అని, ఎవరైతే ఎంత శాతం ఉంటారో అంత శాతం అన్ని రంగాలలో సమానమైన వాటా శాతాన్ని ఇవ్వడం న్యాయపరమైన విషయం అన్నారు. దేశంలో రాష్ట్రంలో బీసీ సామాజిక వర్గాలు సగానికంటే ఎక్కువగా ఉన్న మాట సత్యమని, సగానికంటే ఎక్కువగా ఉన్నటువంటి వాళ్లకు అన్ని రంగాలలో సగం వాటాను కల్పించడం న్యాయమైందన్నారు. బీసీ వర్గాలు కోరుతున్న 42 శాతం రిజర్వేషన్లుకల్పించడం న్యాయపరమైనదని, బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వడము అంటే సామాజిక న్యాయం చేయడము అని అర్థం అన్నారు మహాత్మా జ్యోతిరావు పూలే అణగారిన వర్గాల కోసం త్యాగం చేయడం జరిగిందని పూలే ను గురువుగా స్వీకరించినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఈ దేశంలో అన్ని రంగాలలో వెనక్కి నెట్టివేయబడ్డ వారందరికీ రిజర్వేషన్లు అవసరమని సూచించడం జరిగిందన్నారు. ఇది సామాజిక న్యాయం.కాబట్టి సామాజిక న్యాయం జరగాలంటే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు దక్కాల్సిందేనని, అందుకే శనివారం తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్ కు మా పూర్తి మద్దతును తెలియపరుస్తు బందులో ప్రత్యక్షంగా పాల్గొంటామన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందికి హైపటైటిస్ బి వ్యాక్సిన్

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శించిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ వాణిశ్రీ



ముత్తారం అక్టోబర్,16 (ప్రజా జ్యోతి) ప్రాథమిక ఆరోగ్య కేంద్ర%8% ను గురువారం రోజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ సందర్శించి ఇన్ పేషెంట్స్ మరియు ఓ.పి రిజిస్టర్లను పరిశీలించి చూడడంతో పాటు పేషెంట్స్ ఆల్ రిజిస్టర్స్ ను వెరిఫికేషన్ చేశారు. అనంతరం డాక్టర్ అమరేందర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా వైద్య శాఖ అధికారి మరియు డాక్టర్ అమరేందర్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందికి హెపటైటిస్ బి వ్యాక్సిన్ పట్ల పలు సూచనలు చేసి అవగాహన పరిచారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది కి హైపటైటిస్ వైరస్ నుండి ఇబ్బంది కలగకుండా ఉండడానికి హెపటైటిస్ బి వ్యాక్సిన్ ను ప్రారంభం చేసి సిబ్బందికి ఇవ్వడం జరిగినది మరియు హాస్పటల్ సిబ్బందికి రివ్యూ మీటింగ్ చేశారు. రివ్యూ లో భాగంగా ముఖ్యంగా కమ్యూనికేబుల్ డిసీజెస్ ఏఎంసీ రిజిస్ట్రేషన్ గవర్నమెంట్ డెలివరీ మీద పలు సూచనలు సలహాలు చేశారు మండల వైద్య సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీబీ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ జిల్లా ఇమినేషన్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ కుమార్ హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ బోల్తా డ్రైవర్ మృతి

### యువకుని మృతితో గ్రామంలో విషాదఛాయలు



జమ్మికుంట, అక్టోబర్16 ( ప్రజాజ్యోతి ): హుజురాబాద్ మండలంలోని రాంపూర్ శివారులో నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇసుక ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషాదకర సంఘటన గురువారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు... హుజురాబాద్ మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన చింటూ అనే యువకుడు ఇసుక ట్రాక్టర్ను నడుపుతున్నాడు. అతను విలాసాగర్ నుంచి పెద్దపాపయ్య పల్లెకు ఇసుకను తరలించి అన్లోడ్ చేసిన అనంతరం తిరిగి తన స్వగ్రామం రంగాపూర్ బయలుదేరాడు. ఈ క్రమంలో రాంపూర్ శివారులోకి రాగానే నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారిపై ట్రాక్టర్ను డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా నడపడం వల్లే అదుపు తప్పిందని తెలుస్తోంది. వేగాన్ని నియంత్రించలేకపోయిన ట్రాక్టర్ ఒక్కసారిగా రహదారి మీది నుంచి పక్కనే ఉన్న పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తాపడింటూ తీవ్ర గాయాలపాలై సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు తక్షణమే సంఘటన స్థలానికి చేరుకున్నారు. ట్రాక్టర్ కింద ఇరుక్కుపోయిన డ్రైవర్ మృతదేహాన్ని బయటకు తీసేందుకు పోలీసులు, స్థానికుల సహాయంతో ప్రయత్నాలు చేపట్టారు. ప్రమాదానికి అతివేగమే ప్రధాన కారణమని ప్రాథమికంగా నిర్ధారించిన పోలీసులు మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఈ దుర్ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని అన్ని కోణాల్లోనూ దర్యాప్తు ప్రారంభించారు. డ్రైవర్ మృతితో రంగాపూర్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి..

## రేషన్ బియ్యం పట్టివేత

హుజూరాబాద్, అక్టోబర్ 16, (ప్రజా జ్యోతి : హుజూరాబాద్ పట్టణంలోని బాలాజీ ట్రేడర్స్ రైస్ మిల్లు లో గురువారం విజిలెన్స్, ఇన్ఫోర్స్మెంట్ అధికారులు దాడులు చేసి రేషన్ బియ్యం పట్టుకున్నారు. బాలాజీ ట్రేడర్స్ లో రేషన్ బియ్యం నిల్వ ఉంచారని సమాచారం మేరకు విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడులు నిర్వహించగా 298 క్వింటాల రేషన్ బియ్యం పట్టుకున్నారు. పట్టుకున్న రేషన్ బియ్యాన్ని స్థానిక ఎం ఎల్ ఎస్ పాయింట్ కు తరలించినట్లు విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు వరుణ్ ప్రసాద్, అనిల్ లు పాల్గొన్నారు.



# మావోయిస్టు నేత. మల్లోజుల వేణుకు మంగపేటకు విడదీయలేని బాల్య బంధం



**కాల్వ శ్రీరాంపూర్. (ప్రజా జ్యోతి) అక్టోబర్ 16:**
కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మంగపేట గ్రామానికి ఇటీవల మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర పం డాన్నవిష్ ముందు పెద్దపల్లి జిల్లా కేంద్రానికి చెందిన మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ తో పాటు ఆయన అనుచరులు 60 మందితో ఆయుధాలతో బుధవారం రోజున లొంగిపోవడం దేశంలోనే చర్చనియా అంశంగా మారింది, ఆయన బాల్యం కొంత మంగపేటలో తమ అమ్మమ్మ ఇంట్లో కొంతకాలం సాగింది.మల్లోజుల వేణుగోపాల్ తల్లి మధురమ్మ సొంత గ్రామం మంగపేట నిట్టూరి రాజయ్య రావు. అంబక్కలకు ముగ్గురు కుమార్తెలు ఇద్దరు కుమారులు కాగా మొదటి కుమార్తె మధురమ్మ ల కుమారులే మల్లోజుల కిషన్, మల్లోజుల వేణుగోపాల్. పెద్ద కుమారుడు మల్లోజుల కిషన్ జి .2011వ. సంవత్సరంలో పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో జరిగిన ఎన్కౌంటర్లో మృతి చెందాడు. సరెండర్ అయినా మల్లోజుల వేణుగోపాల్ రెండో కుమారుడు విరీ బాల్యం. కొద్దిరోజులు మంగపేటలో గడిపారు. కిషన్ శివమై కనిపించాడు. వేణు సైతం బ్రతికి ఉండగా చూడడం అని ఆయన బాల్యమిత్రులు తో పాటు ఆయనని చూసిన వారు ఆయనని ప్రాణాలతో చూడలేమని అనుకున్నారు. మల్లోజుల వేణు. లొంగిపోయాడని తెలవడంతో చిన్ననాటి బాల్యమిత్రులు. ఆయనను చూసి వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజా సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి తీసుకెళ్లల్సిన బాధ్యత యూత్ కాంగ్రెస్‌దే

## యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి బండ కిషోర్ రెడ్డి

**మంథని అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి)**
కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి తీసుకెళ్లల్సిన బాధ్యత యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులదే అని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి బండ కిషోర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబుల ఆదేశాల తో యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు తీసుకోవాల్సిన వ్యూహాలు, పార్టీ బలోపేతం కోసం చేయాల్సిన చర్యలపై కీలక చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి బండ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో యూత్ కాంగ్రెస్ కమిటీలను ఏర్పాటు చేసి యువతను పార్టీతో కలిపి ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పని చేయాలని సూచించారు. పార్టీ సిద్ధాంతాలు, నాయకుల త్యాగాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి చేరవేయడం యూత్ కాంగ్రెస్ ముఖ్య బాధ్యతగా అన్నారు. అదేవిధంగా మంథని నియోజకవర్గం లో మంత్రి శ్రీధర్ బాబు, శ్రీను బాబు అమలు చేస్తున్న ప్రజాహిత పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను గ్రామ స్థాయిలో ప్రజలకు వివరించి, ఆ పథకాలు



అందరికీ చేరేలా కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతంతో పాటు ప్రజా సేవను తమ ధ్యేయంగా చేసుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు ఉన్న యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీలను రద్దు చేయడం జరిగిందని, నూతన కమిటీలు నేటి నుంచి వేయడం జరుగుతుందన్నారు.యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీమల సందీప్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో యూత్ కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల కమల్, యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ పరిధిలోని మండలాల అధ్యక్షులు సాధుల శ్రీకాంత్, చిటూరి మహేష్ గౌడ్, గడ్డం క్రాంతి, రెబల్ రాజ్ కుమార్, మోత్కూరి అవినాష్, బక్కతట్ల వినీత్, జాటోత్ వంశీ నాయక్, పర్శవెని నగేష్ యాదవ్, మంథని పట్టణ అధ్యక్షుడు పెంటరీ రాజు పాల్గొన్నారు.

# గర్భంలో నేరం చట్టం చెబుతుంది సమాజం మేల్కొంటుంది

## ఆడపిల్ల పుట్టడం దైవ ఆశీర్వాదం లింగ నిర్ధారణ నేరం, గర్భస్రావం చట్టబద్ధమైతేనే రక్షణ!

**జగిత్యాల,అక్టోబర్ 16, ప్రజాజ్యోతి**
జగిత్యాలలో పిసిపిఎన్డీటి చట్టం (గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధిత చట్టం %-% 1994) మరియు మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ చట్టం (1971, సవరణ 2021) అమలులో భాగంగా జిల్లా ఆరోగ్య శాఖ 2025 అక్టోబర్ 16 గురువారంరోజున భారీ స్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేపటారు ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ సూచనల మేరకు జిల్లా మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ఎం. జైపాల్ రెడ్డి నేతృత్వంలో అధికారులు పట్టణం లోని పలు స్కానింగ్ సెంటర్లు, గర్భస్రావం నిర్వహించే ప్రైవేటు నర్సింగ్ హోములు, అల్ట్రాసౌండ్ సెంటర్లను ఒక్కొక్కటిగా తనిఖీ చేశారు.ఈ తనిఖీల సందర్భంగా స్కానింగ్ యంత్రాల రిజిస్ట్రేషన్ ధ్రువీకరణ పత్రాలు, వైద్యుల అర్హత సర్టిఫికెట్లు, లైసెన్స్ పత్రాలు, "ఫారం ఎఫ్" రికార్డులు సరిగా నిర్వహిం చబడుతున్నాయా అనే అంశాలను అధికారులు జాగ్రత్తగా పరిశీలించారు. స్కానింగ్ సెంటర్లు ప్రతి నెల 5వ తేదీ లోపు ఫారం ఎఫ్ పత్రాలను సమీప పట్టణ ఆరోగ్య కేంద్రం లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సమర్పించడం తప్పనిసరి అని డాక్టర్ జైపాల్ రెడ్డి గుర్తు చేశారు. ఫ్లెక్సీలు, బోర్డులు రూపంలో "ఇక్కడ లింగ నిర్ధారణ చేయబడదు ఇది చట్టరీత్యా నేరం" అనే హెచ్చరికలు రోగులకు కనపడేలా ఉండాలని ఆయన తెలిపారుడాక్టర్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ "లింగ నిర్ధారణ చేసిన వారిపై లేదా దానిని ప్రోత్సహించిన వారిపై మూడు నెలల నుండి మూడు సంవత్సరాల వరకు జైలు శిక్షతో పాటు రూ.10,000 నుండి రూ.50,000 వరకు జరిమానా విధించబడుతుందిఅని అన్నారు పునరావృతమైతే ఐదు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించబడుతుంది. నిబంధనలు అతిక్రమించిన వైద్యుల రిజిస్ట్రేషన్ శాశ్వతంగా రద్దు చేయబడుతుంది అని తెలిపారుమెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ చట్టం ప్రకారం గర్భస్రావం చేయించుకోవడానికి నిర్దిష్ట పరిస్థితులు మాత్రమే చట్టబద్ధంగా అనుమతించబడతాయి. గర్భిణీ స్త్రీ ఆరోగ్యానికి ముప్పు ఉన్నప్పుడు, గర్భంలోని శిశువుకు తీవ్రమైన లోపం ఉన్నప్పుడు, అత్యాచారం లేదా బాల్య వివాహం వల్ల గర్భం వచ్చినప్పుడు మాత్రమే వైద్య నిపుణుల సిఫార్సుతో గర్భస్రావం చేయవచ్చు.20 వారాల లోపు గర్భస్రావం చేయాలంటే ఒకరు, 20 నుండి 24 వారాల మధ్య అయితే ఇద్దరు నిపుణ వైద్యుల అభిప్రాయం తప్పనిసరి. 24 వారాలకు మించి అయితే రాష్ట్ర స్థాయి వైద్య బోర్డు అనుమతి తప్పనిసరి. ఈ నిబంధనలు పాటించకుండా గర్భస్రావం చేయడం చట్టరీత్యా ఘోర నేరం.నిబంధనలు ఉల్లంఘిస్తే విధించే శిక్షలుఅక్రమ గర్భస్రావం చేసిన వైద్యుడు లేదా నర్సింగ్ హోమ్ యాజమాన్యంపై మూడు నుండి ఏడు సంవత్సరాల వరకు జైలు శిక్షతో పాటు భారీ జరిమానా విధించబడు తుంది. గర్భస్రావం కోసం నకిలీ పత్రాలు చూపించడం, రికార్డులు దాచిెట్టడం లేదా తప్పుడు వివరాలు ఇవ్వడం కూడా చట్టరీత్యా శిక్షార్హమైన చర్యలుగా పరిగణిం చబడుతుంది.(పతి అనుమతి పొందిన గర్భస్రావ కేంద్రం తమ వద్ద ర్భస్రావ కేసుల రిజిస్టర్, వైద్యుల అభిప్రాయ పత్రాలు, పేషంట్ అనుమతి పత్రాలు, తదితర రికార్డులు కనీసం ఐదు సంవత్సరాలు సంరక్షించాలి. లైసెన్స్ ఉన్న వైద్యులు మాత్రమే గర్భస్రావం చేయాలి. అర్హత లేని వైద్యులు లేదా సిబ్బంది గర్భస్రావం చేసినా చట్టపరంగా ఘోర నేరం అవుతుంది.ప్రజాజ్యోతి వార్త ప్రభావం:ప్రజాజ్యోతి పత్రికలో గత కొన్ని రోజులుగా ప్రచురితమైన అవగాహనా కథనాల ప్రభావంతో జిల్లా ఆరోగ్య అధికారులు సెంటర్లపై మరింత కఠిన తనిఖీలు ప్రారంభించారు. ఈరోజు జరిగిన ఆకస్మిక తనిఖీలలో స్కానింగ్ సెంటర్లతో పాటు గర్భస్రావ కేంద్రాల్లో రికార్డులు పరిశీలించి, అనుమతుల చెల్లుబాటు ధ్రువీకరించారు.అదేవిధంగా జిల్లా ప్రజలు కూడా పెద్ద ఎత్తున స్పందిస్తూ, "అనుమతిపత్రాలున్న గర్భస్రావ కేంద్రాలను కూడా నిరంతరం పరిశీలించాలి, వైద్యులు వాస్తవంగా పనిచేస్తున్నారో లేదో ధ్రువీకరించాలి" అని ఆరోగ్య అధికారులను కోరారు. గర్భస్రావ కేంద్రాల్లో వైద్యులు కేవలం పేరుకే ఉండి, వాస్తవానికి ఇతరులు నిర్వహిస్తున్నారన్న ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ప్రజలు పారదర్శకతను కోరుతున్నారు.డాక్టర్ జైపాల్ రెడ్డి చివరగా పేర్కొన్నారు "గర్భస్రావం, లింగ నిర్ధారణ చట్టబద్ధ మార్గంలోనే జరగాలి. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవు. ప్రతి జీవం పవిత్రం, ప్రతి బిడ్డ సమాజానికి ఆశ."ఈ తనిఖీలలో హెల్త్ ఎడ్యుకేటర్లు కటుకం భూమేశ్వర్, తరాల శంకర్, ఆరోగ్య విస్తీర్ణ అధికారి ఏనుగంటి రాజేశం పాల్గొన్నారు. గుర్తుంచుకోండి:లింగ నిర్ధారణ నేరం జైలు శిక్ష తప్పదు!అక్రమ గర్భస్రావం చట్టపరమైన ఘోర నేరం!ఆడపిల్ల పుట్టడం పాపం కాదు అది సృష్టి యొక్క శక్తి!

# విద్యార్థులు ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

## దర్యా పూర్ మోడల్ స్కూల్‌ను సందర్శించిన కలెక్టర్



**ముత్తారం అక్టోబర్,16 (ప్రజా జ్యోతి)**
ముత్తారం మండలంలోని దరియాపూర్ తెలంగాణ మోడల్ స్కూల్‌ను గురువారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడారు. పాఠశాల విద్యా, సహ పాఠ్య కార్యక్రమాలను పరిశీలించి పాఠశాల నిర్వహణ, ఉపాధ్యాయులు అందిస్తున్న నాణ్యమైన విద్యా సేవలను ఆయన అభినందించారు. విద్యార్థులు పాఠశాలలోని వనరులను ఉపయోగించుకొని ఉన్నత విద్యను అభ్యసిస్తూ ముందుకు సాగాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ కేసరి సంతోష్ కుమార్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవిపై కార్యకర్తల అభిప్రాయ సేకరణ

## నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన కాంగ్రెస్ పార్టీ



**జమ్మికుంట, అక్టోబర్16( ప్రజాజ్యోతి ):**
సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమం ద్వారా దేశంలో కాంగ్రెస్ పార్టీ నూతన ఒరవడిని తీసుకొచ్చిందని కర్ణాటక రాష్ట్ర హంగల్ శాసన సభ్యుడు మానే శ్రీనివాస్ అన్నారు.గురువారం హుజూరాబాద్ పట్టణంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మానకొండూర్ శాసనసభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ,టీపీసీసీ ఉపాధ్యక్షుడు చిట్ల సత్యనారాయణ,టీపీసీసి పరిశీలకులు మ్యాడం బాలకృష్ణ హాజరై మీడియా సమావేశాన్ని నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ గతం కంటే బిన్నంగా ఈ సారి జిల్లా అధ్యక్షుల ఎంపికను వార్డు,గ్రామం,మండల,నియోజక వర్గ స్థాయి నాయకుల అభిప్రాయాలు తీసుకొని జిల్లా అధ్యక్షున్నీ ఎన్నుకోవడం జరుగుతుందని అన్నారు. దేశంలోని ఐదు రాష్ట్రాల్లో పూర్తి చేసుకొని దక్షిణ భారతదేశంలోనీ తెలంగాణకు ఈ కార్యక్రమాన్ని తీసుకువచ్చామని,జిల్లాల వారిగా పరిశీలకులు నాయకుల అభిప్రాయాలు తీసుకుంటున్నమని,ప్రజల మధ్య ఉండి ప్రజలతో మమేకమయ్యే నాయకులకు అవకాశం దక్కుతుందని,రాబోయే రోజుల్లో జిల్లా అధ్యక్షులకే కాదు మండల నాయకులను కూడా ఇదే విధంగా ఎన్నుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.